# స్నానం సుబ్బారావ్



సుబ్బారావు ఓ చిన్న సైజు ట్రాన్స్‌పోర్టు కంపెనీలో పెద్ద సైజు క్లర్క్‌గా పనిచేస్తున్నాడు. చిన్నప్పటినుంచి ఎవరితోను కలిసి మెలిసి తిరిగే చురుకైన తత్వం కాదు. ఈ కారణంగా పాపం తీరిక సమయాలలో ఇంటిదగ్గర కూర్చుని వీథంతా ఆ మూలనుంచి ఈ మూలకి దీక్షగా చూస్తూ కాలం గడిపేస్తూ వుంటాడు. అయితే సుబ్బారావులో శృంగారం పాళ్ళు మాత్రం ఎక్కువగానే వున్నాయి.

ఉంది సొంత యిల్లు. క్రింది పోర్షన్ అద్దెకిచ్చి పై పోర్షన్‌లో తనుంటున్నాడు. సుబ్బారావుకి ఆ పోర్షన్ కిటికీ దగ్గర కూర్చుని కొన్ని కొన్ని దృశ్యాలు చూడడమంటే మహా యిష్టం. ముఖ్యంగా రోజూ ఉదయం పది గంటల నుంచి పదకొండువరకు సుబ్బారావు కిటికీ దగ్గరనుంచి కదలడు, వదలడు. ఎవరికీ చిక్కడు, దొరకడు. దీనికి ఓ బ్రహ్మాండమైన కారణం వుంది.

పక్క యింటి పెంకుటిల్లుకి కొంచెం దూరంగా ఓ పైకప్పు లేని బాత్రూమ్ వుంది. ఆ పెంకుటిల్లు ఒక పోర్షన్‌లో ఓ డాక్టరుగారు తన శ్రీమతితో వుంటున్నాడు. డాక్టర్‌గారు ఆస్పత్రికి వెళ్ళగానే ఆయనగారి భార్య ఇంచు మించు పది- పదకొండు గంటలమధ్య స్నానానికి ఉపక్రమిస్తుంది. అదండీ అసలు సంగతి. అందుకే సుబ్బారావు ఆ కిటికీలోంచి అభ్యంగన స్నాన దృశ్యాలను ఉచితంగా తిలకిస్తూ, పులకిస్తూ ఆనందపడిపోతుంటాడు.

డాక్టర్‌గారి శ్రీమతి స్నాన సమయానికి సుబ్బారావుకి ఏ పనులు వుండవు. ఒకవేళ వున్నా చేయడు. ఇలా సుబ్బారావు పెళ్ళి చేసుకోకుండా కొన్ని కొన్ని లాభాలు కొట్టేస్తున్నాడు.

చివరికి సుబ్బారావుకి కూడా ఓ పెళ్ళి సంబంధం వచ్చింది. మాధవి అందంగా, పాలరాతి బొమ్మలా వుండడంతో సుబ్బారావును తొలి చూపులోనే ఆకర్షించింది. అన్ని విషయాలు సరే అన్నాక ముహూర్తాలు పెట్టుకున్నారు.

పెళ్ళయింది. ఆ రోజే సుబ్బారావు మొదటిరాత్రి. అత్తగారింట్లో ఉదయం లేస్తూనే రానున్న రాత్రిని పంచ రంగుల్లో వూహిస్తూ బాల్కనీ మంచి బ్రష్ చేసు కుంటున్నాడు. ఇలా బ్రష్ చేసుకుంటున్నప్పుడు సుబ్బా రావుకి కుర్రాళ్ళ నవ్వులు వినిపించాయి. అత్తగారింటి ప్రక్క మేడలో ఓ నలుగురు కుర్రాళ్ళ నవ్వులు విని పించాయి. అత్తగారింటి ప్రక్క మేడలో ఓ నలుగురు కుర్రాళ్ళు వున్నారు. వాళ్ళ గదినుంచే నవ్వులు. వాళ్ళంతా వాళ్ళ గది కిటికీ దగ్గర కూర్చుని నవ్వుకుంటున్నారు. సుబ్బారావు పలకరింపుగా ఓసారి చూసి, బ్రష్ చేయడం పూర్తికావడంతో క్రిందికి దిగిపోయాడు.

అప్పటికే కొత్త పెళ్ళికూతురు తలారా స్నానం చేసి అందంగా ముస్తాబై వూరిస్తూ కనబడడంతో సుబ్బారావు ఒక్కసారిగా ఆమెను కౌగలించుకోబోయాడు. వెంటనే మాధవి అమడ దూరం జరిగి 'అంతా రాత్రే' అని కళ్ళతోనే చెప్పి స్నానానికి పంపించింది. కొత్త ఉత్సాహంతో స్నానానికి బయలుదేరిన సుబ్బారావు ఒక్కసారిగా బాత్రూమ్ దగ్గర నిలబడిపోయాడు. బుర్రలో ఎన్నో ఆలోచనలు డిస్కో డాన్స్ చేస్తున్నాయి. కొద్దిసేపు మనసంతా కకావికలు అయిపోయింది. ఇక స్నానం చేయలేక వెంటనే ఇంట్లోకి వచ్చేశాడు.

సుబ్బారావు స్నానం చేయకుండా అలా గబుక్కున లోనికి వచ్చేయడం మాధవికి అర్థం కాలేదు. "ఏమయిందండీ" అన్న ప్రశ్నకు "అవునూ నువ్వు ఎన్ని గంటలకు రోజూ స్నానం చేస్తావ్? ఎక్కడ?" అన్న ప్రశ్న మాత్రం వినిపించింది. సుబ్బారావు చిలిపి ప్రశ్నకు సిగ్గుపడిపోతూ, ముసిముసిగా నవ్వుతూ "రోజూ, బాత్రూమ్‌లో ఉదయం చేస్తాను" అంది మాధవి. పైగా అక్కడ చేయకపోతే నాకు స్నానం చేసినట్టు కూడా వుండదని అంది శ్రీమతి. ఇక సుబ్బారావు బాధ వర్ణనాతీతం. ఏం చేయాలో పాలుపోక చతికిలపడ్డాడు. తన అందమైన మాధవి రూపం మరో విధంగా దేవతా వస్త్రాలలో... అబ్బ ఆ ఆలోచన వస్తుంటే సుబ్బారావు నోట మాట కూడా ఆగిపోయింది.

స్నానం చేయాలన్న ధ్యాసే లేకుండా మొదటిరాత్రి గురించి కూడా మర్చిపోయి షాక్ తిన్నవాడిలా అయి పోయాడు సుబ్బారావ్. ప్చ్... పాపం మబ్రావ్.

—నాగేంద్ర


చదవండి! చదివించండి!!

విజ్ఞాన వికాసాలకు-ఉత్తమ సాహిత్య పరిచయానికి

## తెలుగు విద్యార్థి

విద్యా సాంస్కృతిక మాసపత్రిక

విద్యారంగ ప్రగతికి, విద్యార్థుల విజ్ఞాన వికాసాలకు, ఉత్తమ సాహిత్య పరిచయానికి కృషి చేస్తున్న ఏకైక తెలుగు మాసపత్రిక.

* పాఠకుల ప్రశ్నలకు శ్రీ ఆవుల సాంబశివరావుగారి సమాధానాలు
* విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ టి. వెంకారెడ్డిగారితో పాఠకుల ముఖాముఖి
* 'నా మీద నాకే జాలిగా వుంది' డాక్టరు రావూరి భరద్వాజగారి సీరియల్
* విద్యా విషయక వ్యాసాలు, ప్రముఖుల పరిచయాలు, కథానికలు, కవితలు, నాటికలు, కొత్త పుస్తకాల సమీక్షలు, ప్రభుత్వ ఉత్తర్వులు, తరగతి గదిలో బయటా విద్యార్థి కుపకరించే అనేక విజ్ఞాన విషయాలలో, మల్టీకలర్ ముఖచిత్రంతో ప్రతి నెల 25వ తేదీకే పై నెల సంచిక వెలువడుతుంది.
* ప్రాతినిధ్యం లేని చోట్ల ఏజంట్లు కావాలి.

విడిప్రతి: రు. 2-50 పై॥ సంవత్సరం చందా రు. 30-00

వివరాలకు:

తెలుగు విద్యార్థి

పోస్టుబాక్సు నెం: 7

మచిలీపట్నం. 521 001.